డీ వార్మింగ్ ప్రోగ్రాంను జయప్రదం చేయాలి

- జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

పాపన్నపేట, జూన్ 14: ఈ నెల 20న నిర్వహించబోయే జాతీయ కార్యక్రమం డీ వార్మింగ్ పోగ్రాంను జయప్రదం చేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు. శుక్రవారం మండలంలోని పోడచన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీచేశారు. పోడచన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేషనల్ ఆస్యూరెన్స్ స్టాండర్డ్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారి నవీన్‌కుమార్, డాక్టర్ దీక్ష, వార భద్రప్ప, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరా, భూమేశ్వర్ ఉన్నారు.

గోహత్య నిషేధించాలంటూ వినతి పత్రం

పాపన్నపేట, జూన్ 14: గోవుల హత్య నిషేధించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భూవన్ కుమార్, భారత్, ప్రవీణ్, ఎస్సై నరేశ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

పాఠశాల వాహనాలు సీజ్

నర్సాపూర్, జూన్14: పట్టణంలోని రెండు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలోని ఎస్టీ డాన్‌బాస్కో, అక్షర ప్రైవేట్ స్కూళ్లకు చెందిన వాహనాలకు సరైన ధ్రువ పత్రాలు, ఫిట్‌నెస్ లేనందున సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సులు సరైన ధ్రువపత్రాలు, ఫిట్‌నెస్ కలిగి ఉండాలని, లేకుంటే చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సివిల్ సర్వీస్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 14: యూపీఎస్‌సీ నిర్వహించే సివిల్ సర్వీస్ పరీక్ష-25కు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గిరిజన ఐపీఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులను రాత పరీక్ష ద్వారా ఎంపికల చేయనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించరాదన్నారు. http://studycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈనెల 30వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 6281766534 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్నశంకరంపేట, జూన్14: మండలంలోని శాలిపేట 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఈనెల 15న (శనివారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శాలిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని ఖాజాపూర్, రామయ్యపల్లి, చెన్నాయపల్లి, శాలిపేట గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రశాంతంగా మున్సిపల్ సాధారణ సమావేశం

తూప్రాన్, జూన్ 14: తూప్రాన్ మున్సిపాలిటీ సాధారణ సమావేశాన్ని చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని పలు అంశాలపై చర్చించి, తీర్మానాలు చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ ఖాజా మోయిజుద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS for SALE

Peram

దుండిగల్ ORR ప్రక్కన HMDA, RERA Approval కలిగి ఉన్న బాల్య కట్టుకోవడానికి అనువైన లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును.

బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.

గమనిక: ఈ లేఅవుట్ చుట్టుప్రక్కల గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్, విల్లాస్ ఉన్నవి. మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

Trendz apartments, Gachhibowli

9849 162 168

WANTED

★Skills Required: Languages: English, Hindi, Ms Office, Word, Excel. Qualification: Graduation. Work Location: Sangareddy, Salary : 15,000/-. If interested, WhatsApp On: 7042239999, 9502187777

NT-Narsa

LOST

★I, MALUPATHI SANDEEP KUMAR REDDY, S/o. M.Chandra Reddy, R/o. H.No. 6-53, Rd.No. 3(B), Bhavanipuram, Ameenpur, Sangareddy-502 032, TG, have Lost My Original Passport No. J8975381, while travelling Near Ameenpur by Auto. If found anyone, Call: 9440048077.

NT-333801

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రియములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెదక్ రూరల్: మెదక్ మండలం ర్యాలమడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

రామాయంపేట: మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

కౌడిపల్లి: దేవులపల్లి పాఠశాలలో విద్యార్థులతో సామూహిక అక్షరభ్యాసం

బడీడు పిల్లలను బడికి పంపించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం
- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పుస్తకాలు, నోట్ బుక్కులు, పలకల పంపిణీ
- సర్కారు స్కూళ్లల్లోనే నాణ్యమైన విద్య
- ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించిన ఎంఈవోలు, ప్రత్యేక అధికారులు

నర్సాపూర్: మున్సిపల్ హన్మంతాపూర్‌లో చిన్నారులతో అక్షరభ్యాసం చేపిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



చిలిపిచెడ్: చండూర్‌లో అంగన్‌వాడీ పిల్లలను ప్రాథమిక పాఠశాలకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

చిలిపిచెడ్: సోమక్కపేటలో బ్యాంగులు, పలుకలు పంపిణీ చేస్తున్న ఆంజనేయులు, వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఈవోలు, ప్రత్యేక అధికారులు శుక్రవారం సాముహిక అక్షరాభాస్యం చేయించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో అక్షరాలు దిద్దించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నదని, ప్రతి విద్యార్థి సర్కారు బడుల్లోనే విద్యాభ్యాసం చేయాలని సూచించారు. విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం, క్రమశిక్షణతో కూడిన చదువు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు, ఫీజుల్లేకుండా చదువులు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలిపారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు కుర్చీలు, బ్యాంగులు, పలుకలు పంపిణీ చేశారు. - న్యూస్‌నెట్‌వర్క్, మెదక్ జూన్14

చిన్నశంకరంపేట: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

వెల్దుర్తి: విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వరూపానరేందర్, ఎంఈవో

రామాయంపేట మండలం కోనాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

నిజాంపేట: సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఎం జ్ఞాలమాల

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

- ఎస్పీ డాక్టర్ బాలాస్వామి

మెదక్ అర్బన్/తూప్రాన్, జూన్ 14: పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ డాక్టర్ బాలాస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ నేపథ్యంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎవరైనా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు జిల్లాలో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, పశువుల ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన అన్ని రకాల నిబంధనలు పాటించాలని సూచించారు. ఆవులు, లేగ దూడలను రవాణా చేయవద్దన్నారు. తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్సైలు శివానందం, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం

నర్సాపూర్ రైతువేదికలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, జూన్14: రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్ట పరిహారం చెల్లిస్తామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సాపూర్‌లోని రైతువేదికలో ఆర్ ఆర్‌ఆర్‌కు సంబంధించిన భూసేకరణలో భాగంగా భూమి సేకరిస్తున్న రైతులతో అవార్డు ఎంక్వైరీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శివంపేట్ మండలంలోని గుండ్లపల్లి, పాంబండ, ఉసిరికపల్లి, పోతులబోగూడ, లింగోజిగూడ, కొత్తపేట్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు కోల్పోతున్న భూమి వివరాలను వారికి తెలియజేస్తూ, అందులో ఏదైనా పొరపాట్లు ఉంటే వాటికి సంబంధించిన దరఖాస్తులు తిరిగి ఇచ్చినట్లయితే, వాటిపై విచారణ జరిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పద్మ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

వనదుర్గాకు ఏపీ కార్పొరేటర్ల పూజలు

పాపన్నపేట, జూన్ 14: ఏడుపాయల వనదుర్గాభవానీ మాతకు ఆంధ్రప్రదేశ్ నెల్లూరు నియోజకవర్గంలోని సిటీ కార్పొరేటర్లు శుక్రవారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మెదక్ మున్సిపల్ తాజా మజీ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్‌గౌడ్‌తో కలిసి వారు ప్రత్యేక పూజలు చేశారు. వారితో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణ గౌడ్ ఉన్నారు.

మద్యం తాగి ఒకరు మృతి

పెద్దకొడప్‌గల్, జూన్ 14: అతిగా మద్యం తాగి ఒకరు మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా పిట్లంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం మారడి గ్రామానికి చెందిన చాకలి కాశీరాం(29) ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. మద్యానికి బానిసైన అతడు వచ్చిందంతా తాగుడుకు ఖర్చు చేసేవాడు. తల్లిదండ్రులు, భార్య మందలించినా, పరిస్థితి మారలేదు. గురువారం పిట్లం వెళ్లివస్తానని చెప్పి ఆటో తీసుకుని ఇంటి నుంచి బయల్దేరాడు. పిట్లంలోని సాయిగార్డెన్ వెనకాల తన ఆటో ఆపి మద్యం తాగాడు. ఆటోలోనే మృతి చెందాడు. శుక్రవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పిట్లం పోలీసులు తెలిపారు.

వీధి కుక్కలు, పశువులకు టీకాలు

చిలిపిచెడ్, జూన్ 14: గ్రామాల్లోని వీధి కుక్కలు, పశువులకు యాంటీ రెబీస్ టీకాలు ఇవ్వడంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చిట్కుల్ పశువైద్యాధికారి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శీలాంపల్లిలో పశువులు, వీధి, పెంపుడు కుక్కలకు యాంటీ రెబీస్ టీకాల కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆనంద్‌తో కలిసి ప్రారంభించారు. చికెన్ సెంటర్లు, కోళ్ల ఫారాల దగ్గర చనిపోయిన కోళ్లను పడేయకుండా, గుంత తీసి పాతిపెట్టాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్, గ్రామ కార్యదర్శి భూమేశ్ తదితరులు ఉన్నారు.

కుక్కకు టీకా ఇస్తున్న డాక్టర్ వినోద్ కుమార్, పక్కన ఎంపీడీవో ఆనంద్

చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించాలి

చేగుంట, జూన్14: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎదుగుదలను తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఐసీడీఎస్ సీడీపీవో స్వరూప తెలిపారు. మండలంలోని వడియారం, చేగుంటలో పలు అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ఐదేండ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేయాని. చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని, పిల్లల ఎత్తు, బరువు, కొలతలను క్రమం తప్పకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కొలుతలు తీసుకుంటున్న సీడీపీవో సువర్ణ

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

నల్లాల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో దామోదర్

చిన్నశంకరంపేట, జూన్ 14: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ఇంటింటికీ నల్లాల సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్పల్లిలో నిర్వహించిన ఇంటింటికీ మిషన్ భగీరథ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఇంటింటికీ మిషన్ భగీరథ సర్వే కొనసాగుతుందన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. నల్లాలు ఏవిధంగా వస్తున్నాయి, పని తీరు ఎలా ఉందని అధికారులకు తెలిపాలన్నారు. ఆయనతో పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్‌గౌడ్ ఉన్నారు.

వనదుర్గా ప్రాజెక్టులో మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట్, జూన్14: ఏడుపాయల దుర్గమ్మ దర్శనం కోసం వచ్చిన భక్తుడు వనదుర్గా ప్రాజెక్టులో మునిగి మృతిచెందిన ఘటన పాపన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏడుపాయల్లో శుక్రవారం జరిగింది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన వినోద్ (48) కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల దర్శనం కోసం వచ్చాడు. సాయంత్రం స్నానం కోసం వనదుర్గా ప్రాజెక్టులోకి దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. ఎస్సై నరేశ్ గజఈతగాళ్లతో గాలించి, మృతు దేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నీటి నిల్వలు తొలిగించాలి

నిజాంపేట, జూన్ 14: దోమల వృద్ధికి నీటి నిల్వలే కారణమని, వాటిని పూర్తిగా తొలిగించాలని మండల ప్రత్యేకాధికారి గోవింద్ అన్నారు. శుక్రవారం నందిగామలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సిబ్బందితో నీటి నిల్వలు తొలిగింపజేశారు. ప్లాస్టిక్ సంబంధ వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంతరం బడిబాటలో భాగంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్‌హుస్సేన్, ఏఈవో కావేరి, అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, సీతారామలక్ష్మీ, ఆశవర్కర్ గౌరి పాల్గొన్నారు.

నందిగామలో నీటి నిల్వలు తొలిగించాలని సూచిస్తున్న ప్రత్యేకాధికారి గోవింద్

బడి బయటి పిల్లలు బడిలోకి..



కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తున్న ఎంఈవో

కొల్చారం, జూన్14: బడిబాట కార్యక్రమంలో భాగంగా కొల్చారం ఎంఈవో నీల కంఠం ముగ్గురు గిరిజన బాలికలను స్థానిక కస్తుర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం చేర్పించారు. మండలంలోని సంగాయిపేట తండాకు చెందిన ముగ్గురు విద్యార్థినులు బడిమానేసి బడి బయట ఉండగా, బడిబాట నిర్వహిస్తున్న క్రమంలో వీరు కనిపించారు. గమనించి వెంటనే విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు, సంగాయిపేట తండా ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, సీఆర్‌పీ సాయికుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

చేగుంట, జూన్14: పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 19 ఏండ్ల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. శుక్రవారం చేగుంట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, పాఠశాల హెచ్ఎంల సమావేశాన్ని స్థానిక ఎంపీడీవో చెన్నరెడ్డి, పీహెచ్‌సీ వైద్యుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు.

అధిక ఫీజుల వసూలుపై చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్, జూన్ 14: అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చ ర్యలు తీసుకోవాలని మాల మహానాడు స భ్యులు ఎంఈవో బుచ్చానాయక్‌కు శుక్రవా రం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షుడు నరేశ్ మాట్లాడుతూ నర్సాపూర్‌లోని ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నార్టీ విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాల్సి ఉన్నా అమలు కావడం లేదన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్యనందించాలి

పీఎన్ రెడ్డి నలంద స్కూల్‌లో అడ్మిషన్ ఇప్పిస్తున్న న్యాయవాది స్వరూపారాణి

నర్సాపూర్, జూన్ 14: ప్రైవేట్ విద్యా సంస్థలు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందించాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత పిలుపునిచ్చారు. నర్సాపూర్‌కు చెందిన ఒంటరి మహిళ కావ్య తన పిల్లలను చదివించే స్తోమత లేక మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఆ మహిళ ఆవేదనకు స్పందించి నర్సాపూర్‌లోని పీఎన్ రెడ్డి నలంద స్కూల్ అధినేత పల్లె నరసింహారెడ్డి ఆ పిల్లలిద్దరికీ ఉచితంగా విద్యను అందించడానికి ముందుకొచ్చారు. దండెపు శెట్టి వినోద్‌కుమార్ పుస్తకాలకు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది స్వరూపారాణి, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ప్రైవేట్ క్లినిక్ దగ్ధం

చిన్నశంకరంపేట, జూన్ 14: విద్యుదాఘాతంతో ఓ ప్రైవేటు క్లినిక్ దగ్ధమై, రూ.1.50లక్షల ఆస్తి నష్టం జరిగిన ఘటన చిన్నశంకరంపేటలో శుక్రవారం జరిగింది. చిన్నశంకరంపేటకు చెందిన రామలింగానికి ప్రైవేటు క్లినిక్ ఉంది. కరెంటు షార్ట్‌సర్క్యూట్‌తో ఆ క్లినిక్‌కు నిప్పంటుకుని ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. విషయాన్ని చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పినా ఫలితం లేకుండా పోయింది. మెడికల్‌కు సంబంధించిన సామన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రభుత్వం ఆదుకుని సాయం అందించాలని బాధితుడు రామలింగం కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన క్లినిక్

రక్తదాతను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

నర్సాపూర్, జూన్ 14: అంతర్జాతీయ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని 65 సార్లు రక్తదానం చేసిన నర్సాపూర్ బిల్ కలెక్టర్ బాదే పాపారావును మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ జైత్‌రామ్ నాయక్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాంచందర్, నాయకులు బాల్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మేనేజర్ మధుసూదన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

APGVB | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

హెడ్ ఆఫీస్ : వరంగల్ రీజినల్ ఆఫీస్ : సిద్దిపేట

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల 29.06.2024న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు 29.06.2024న సా॥ 4.00 గం.కు లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి పిచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా సంబంధిత శాఖల వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

క్ర. సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
1.	73208198129	శ్రీ మిద్దెల మహేష్ తండ్రి శ్రీనివాస్, ఇం.నెం. 8-10, చిన్న కోడూర్ గ్రామం & మండలం, సిద్దిపేట జిల్లా - 502276	31.44	చిన్నకోడూర్ - 8188
2.	73201017265	శ్రీమతి పోతుల సుమిత్ర భర్త శ్రీనివాస్, ఇం.నెం. 1-12-26/1/9, RTC కాలనీ, మెదక్, తెలంగాణ-502110	11.82	మెదక్ - 8139
3.	73208679051	శ్రీమతి పోతుల సుమిత్ర భర్త శ్రీనివాస్, ఇం.నెం. 1-12-26/1/9, RTC కాలనీ, మెదక్, తెలంగాణ-502110	5.32	మెదక్ - 8139
4.	73203187939	శ్రీమతి కూర సుధారాణి భర్త కూర రాజేందర్, ఇం.నెం. 1-12-1/1, Jabbikaunta, మెదక్, తెలంగాణ-502110	19.71	మెదక్ - 8139
5.	73206918786	శ్రీమతి కూర సుధారాణి భర్త కూర రాజేందర్, ఇం.నెం. 1-12-1/1, Jabbikaunta, మెదక్, తెలంగాణ-502110	8.43	మెదక్ - 8139

తేది: 14-06-2024, ప్రదేశం: సిద్దిపేట సం/- AGM & రీజినల్ మేనేజర్, APGVB, సిద్దిపేట రీజియన్.